01ATP20F_01ATP20F.qxd 20-06-2024 PM 10:40 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 21 జూన్ 2024 పేజీలు : 04


# వసతి గృహంలో మరమ్మతులు చేపట్టాలి

- విద్యార్థు సంఖ్యను మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలి, అవసరమైన సౌకర్యాలు కల్పించాలి.
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



**అనంతపురం, జూన్ 20 ప్రభాతవార్త బ్యూరో**

సాంఘి క సంక్షేమ సమీకృత బాలుర వసతి గృహంలో అవసరమైన మరమ్మతులు త్వరితగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వి. ఐఏఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం తాడిపత్రి పట్టణంలోని నందలపాడు వద్దనున్న సంఘిక సంక్షేమ సమీకృత బాలురవసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహంలో మరుగుదొడ్లు, టాప్, తదితర అవసరమైన అన్ని రకాల మరమ్మతులు చేపటా ్టలని ఆదేశించారు. వసతి గృహంలో సకల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, విద్యార్థుల సంఖ్యను మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాల కల్పన చేపట్టాలన్నారు. వసతి గృహాన్ని శుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంక్షేమ శాఖ జెడీ మధుసూదన్ రావు, ఎస్సీ డబ్యూఓ, పక్కీరయ్య, తహసీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలి

-సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వైఖోమ్ నిదియా దేవి
-వజ్రకరూరు జెడ్పీహెచ్ఎస్ తనిఖీ, ఉపాధ్యాయులతో సమావేశం



వజ్రకరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సమగ్రశిక్ష ఏపీసీ వైఖోమ్ నిదియా దేవి,

**ఉరవకొండ, జూన్ 20 ప్రభాతవార్త**

ప్రభుత్వపాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థు లకు నాణ్యమైన విద్యను అందించాలని సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వైఖోమ్ నిదియా దేవి సూచించారు. గురువారం ఆమె వజ్రకరూరు మండల కేంద్రంలో పర్యటించి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో తనిఖీలు నిర్వహించి విద్యార్థుల తో ముచ్చ టించి ఉపాధ్యాయులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఈ సంద ర్భంగా ఏపీసీ వైఖోమ్ నిదియాదేవి మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించడం ద్వారా పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దవచ్చన్నారు. పిల్లలు ఉత్తమ పౌరులుగా ఎదగడంలో ఉపాధ్యాయులది కీలక పాత్రని గుర్తు చేశారు. కొద్దిసేపు ఉపాధ్యాయినిగా మారిన ఏపీసీవిద్యార్థులకు గణితాన్ని బోధించా రు. ఐఎఫ్పీ ప్యానల్స్ పనితీరును అడిగి తెలుసుకు ని విద్యార్థులతో అనేకవిషయాలపై ముచ్చటించా రు. అనంతరం స్టూడెంట్స్ కిట్స్ పరిశీలనకై మండల స్టాక్‌పాయింట్‌ను సందర్శించారు. కిట్స్ నుసకాలంలో విద్యార్థులకు అందజేయాలని ఎంఈఓ లు ఎర్రిస్వామి, తిమ్మప్పలను ఆదేశించారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఏపీసీ వైఖోమ్ నిదియా దేవి

# అక్రమ హాజరు..అవినీతి జోరు..!

: ఉపాధిహామీలో ఎఫ్ఏల నిలువుదోపిడీ
: బినామీ కూలీలతో అక్రమాల సునామీ



ఉపాధి పనుల్లో కూలీలు



మస్టర్లలో కూలీల వేలిముద్రలు

**తాడిపత్రి, జూన్ 20, ప్రభాతవార్త**

కూలీలకు ఉన్నచోటనే ఉపాధి కల్పించాలనే సంకల్పంతో ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం అధికారులు, పాలకులు, సిబ్బంది చేతిలో చిక్కి శల్యమవుతోంది. బినామీ పేర్లతోనూ, దొంగ మస్టర్ల నమోదుతోనూ క్షేత్ర సహాయకులు అందినకాడికి దోచుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాడిపత్రి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఈ అక్రమాలు యథేశ్చగా సాగుతున్నా అధికారులు తూతూమంత్రంగా తనిఖీలు చేస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఉపాధి కూలీలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఉపాధి పనుల్లో రూ. కోట్లలో అక్రమాలు బయట పడుతున్నా రూ. వేలల్లో జరిమానాలు విధించి సరిపెడుతుండటం, సంబంధిత అధికారులపై చర్యలు లేకపోవడం, రాజకీయ పలుకుబడితో క్షేత్రస్థాయి సిబ్బంది అక్రమాలు యథేశ్చగా చలామణి అవుతున్నాయి. నేతల నుంచి ఉన్నతాధికారుల వరకు ఎవరి వాటా వారికి చేరుతుండటంతో ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఈ ఎఫ్ఏల నియమాకాల కోసం రాజకీయ నాయకుల కన్నుపడుతోంది. ఆయా పార్టీల గెలుపు కోసం పనిచేసిన క్షేత్రస్థాయి నాయకులు ఎఫ్ఏ హోదా మావాడికి కావాలంటే మావాడికి కావాలంటూ వారిలో వారే పోటీలకు దిగుతున్నారు.

### బినామీ పేర్లతో అక్రమాల సునామీ..!

ఉపాధి హామీ పథకం కొందరు క్షేత్ర సహాయకుల అక్రమ సంపాదనకు వరంగా మారింది. బినామీ కూలీలకు చెల్లించే సొమ్ములో తమకు సగం వరకు ఇవ్వాలనే ఒప్పందం మేరకు కొందరు ఎఫ్ఏలు పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నారు. గ్రామాల్లో వారికి నమ్మకస్తులైన వారి పేర్లు, రాజకీయ నాయకుల అనుచరుల పేర్లు పనికి రాకున్నా మస్తరులో వేసి నగదు వారి ఖాతాల్లో జమయ్యేలా చేస్తున్నారు. ముందస్తుగా మాట్లాడుకున్న విధంగా బినామీ కూలీలు తమ ఖాతాల్లో జమైన సొమ్మును ఎఫ్ఏలకు చెల్లిస్తున్నారు. వ్యవస్థీకృత లోపాలు అసలైన ఉపాధి కూలీల పాలిట శాపంగా మారాయి. మొక్కుబడిగా తనిఖీలు నిర్వహిస్తుండటంతో నిక్కచ్చిగా పనులకు వచ్చే కూలీలకు పొట్టకొడుతున్నట్లవుతోంది. ఏళ్ల తరబడి అక్రమాలకు అలవాటు పడటం, ఎంతో కొంత రికవరీ చూపడం, తప్పులు మాఫీ చేయించుకోవడం సిబ్బంది బాగా నేర్చుకున్నారనే ఆరోపణలు బాగా వినిపిస్తున్నాయి. ఏడాదిన్నర కిందట పనుల పర్యవేక్షణకు డ్రోన్ వ్యవస్థ తీసుకురాగా వాటి జాడే లేదు. పనుల పర్యవేక్షణ లోపం, అంబుడ్స్‌మెన్ వ్యవస్థల నిర్వీర్యం వెరసి ఉపాధి హామీ పథకం తీరు అస్తవ్యస్తంగా మారింది.

### మస్తర్ల తనిఖీలెక్కడ..!

క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ కూలీల హాజరు సమయంలో సామూహికంగా ఫోటోలు తీసి జియోట్యాగ్ చేస్తున్నా పారదర్శకత కరవైంది. ఎంత మంది కూలీలు హాజరయ్యారనే విషయాన్ని, నమోదు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించడంలేదని కూలీలు వాపోతున్నారు. తక్కువ మంది పనిచేస్తున్నా ఎక్కువ మందికి హాజరు వేసి కొందరు క్షేత్ర సహాయకులు నిధులను స్వాహా చేస్తున్నారు. యాడికి మండలంలో స్థానిక నేతలకు చెందిన వ్యక్తులకు ఉదారంగా హాజరు వేసి నెల నెలా వారి ఖాతాల్లో ఉపాధి సొమ్ము జమచేస్తున్న దుస్థితి ఏర్పడింది. వీటికి తోడు ఏపీడీ, ఎంపీడీవోలు, ఏపీవోల తనిఖీల్లో డొల్లతనం బయట పెట్టడం లేదని కూలీలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పనుల ఎంపికలో గ్రామ సభల నిర్వహణ నామ మాత్రంగా మారడం, అరకొరగా నిర్వహించే గ్రామ సభల్లో ఫిర్యాదులొచ్చినా పట్టించుకోకపోవడంతో అక్రమాల హాజరుతో అందినకాడికి దోచేయడం యథేశ్చగా సాగుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఉపాధి హామీ పథకం అమలు తీరుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధి కూలీలు కోరుతున్నారు.

# కణేకల్లు మండలంలో కేంద్ర కరువు బృందం పర్యటన



కేంద్ర బృందానికి వినతిపత్రం అందిస్తున్న తెదేపా నాయకులు..

**కణేకల్లు, జూన్ 20 ప్రభాతవార్త:**

మండలంలోని సొల్లాపురం గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో గురువారం రబీ 2023-24లో కరువు పరిస్థితిపై క్షేత్రస్థాయిలో పర్యటించిన ఇంటర్ మినిస్టిరియల్ సెంట్రల్ టిం లీడర్(జాయింట్ సెక్రటరీ, సిఈఓ, పిఎంఎఫ్‌బివై డిపార్ట్మెంట్ ఆఫ్ ఆగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్, న్యూఢీల్లీ)రితేష్‌చౌహాన్ ఐఏఎస్, హైదరాబాద్ డిటిఈఆఫ్ అయిల్ సీడ్స్ డెవలప్మెంట్ డైరెక్టర్ డా.కె.పొన్నుస్వామి, న్యూఢీల్లీ ఎంఎంసీఎఫ్పీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఆగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ డిప్యూటి డైరెక్టర్ సునీల్‌దూబే, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ తదితరులు రైతులు, గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పరిధిలో కరువు పరిస్థితిపై ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా అధికారులు కేంద్ర కరువు బృందానికి వివరించారు. అనంతరం సమావేశంలో రైతు వెంకటరెడ్డి మాట్లాడుతూ మా గ్రామంలో 2023రబీ సీజన్‌లో పపుశెనగ పంట వచ్చిన పాపన లేదని, వర్షాలు లేక పంట మొత్తం తీవ్ర నీటి ఎద్దడి

మిగతా 4లో...


వార్త జాతీయ దినపత్రికకు

రిపోర్టర్స్ కావలెను

అశేష పాఠకుల ఆదరాభిమానాలందుకున్న వార్త జాతీయ దినపత్రికకు ఈ క్రింది సెంటర్లలో రిపోర్టర్లు కావలెను.

పెద్దపప్పూరు, వజ్రకరూరు, బొమ్మనహాళ్, గుంతకల్ టౌన్, గార్లదిన్నె, నార్పల, సోమందేపల్లి, పెనుకొండ మరియు పరిగి.

: అర్హతలు : డిగ్రీ ఉత్తీర్ణులై, స్థానికులై ఉండాలి.
వయస్సు 40 సం॥ల లోపు

ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా & 3 పాస్‌పోర్టు సైజు ఫోటోలతో 27-06-2024న ఉదయం 10 గం॥లకు ఈ క్రింది చిరునామాలో హాజరుకాగలరు

వార్త ప్రాంతీయ కార్యాలయం
డిసిఎంఎస్ కాంప్లెక్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రక్కన, అనంతపురం.

: బ్యూరో : 9848997171
: బ్రాంచ్ మేనేజర్ : 9848996402


# ఎకరాకు క్వింటాల్ దిగుబడి కూడా రాలేదు..ఆదుకోండి..!

-పెద్ద కౌకుంట్లలో పర్యటించిన ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీంను వేడుకున్న రైతులు
-పశువుల మేతకై ట్రాక్టర్ వరిగడ్డిను 9వేల రూపాయలకు కొనగోలు చేస్తున్నామని ఆవేదన
-అధికారుల నిర్లక్ష్యం, స్కీమ్ కార్మికుల సమ్మెలతో తాగునీటి సమస్య తీవ్రమైందని ఆగ్రహం
-క్షేత్రస్థాయిలో పరిశీలించి తయారు చేసిన నివేదికను కేంద్రం ప్రభుత్వానికి అందజేస్తామన్న సెంట్రల్ టీం



ఉరవకొండ మండలం పెద్దకౌకుంట్ల గ్రామంలో రబీ పంట కాలంలో కరువుపై ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను తిలకిస్తున్న ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం



రైతులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం లీడర్, జాయింట్ సెక్రెటరీ, సీఈఓ, పీ.ఎం.ఎఫ్.బి.వై డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ రితేష్ చౌహాన్

**ఉరవకొండ, జూన్ 20 ప్రభాతవార్త**

రబీ పంట కాలంలో ఎకరాకు 20వేల నుండి 30వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పప్పుశెనగను సాగుచేస్తే వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎకరాకు కనీసం ఒక క్వింటాల్ దిగుబడి కూడా రాలేదని పెట్టుబడులతోపాటు దిగుబడులను కోల్పోయామని తమకు న్యాయమైన పరిహారం అందించి ఆదుకోవాలని రైతులు వేడుకున్నారు.

గత 2023-24 రబీ పంట కాలంలో ఏర్పడిన కరువు పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించడానికిగాను గురువారం ఇంటర్ మినిస్టిరియల్ సెంట్రల్ టీం లీడర్ (జాయింట్ సెక్రటరీ, సీఈఓ, పి.ఎం.ఎఫ్.బి.వై డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండర్ ఫార్మర్స్ వెల్ఫేర్) రితేష్ చౌహాన్, డీటీఈ ఆఫ్ ఆయిల్ సీడ్స్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ డా॥పొన్నుస్వామి, ఎంఎంసీఎస్సీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ సునీల్ దూబే, జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌తో కూడిన బృందం అనంతపురం జిల్లా ఉరవకొండ మండలంలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలో పర్యటించింది. ఈ సందర్భంగా అక్కడ రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన బృందం కరువుపై రైతుల ద్వారా వాస్తవ పరిస్థితులను తెలుసుకొని వివరాలను నమోదు చేసుకొని ఉరవకొండ ప్రాంతంలో కరువు పరిస్థితులకు అద్దం పట్టేలా వ్యవసాయశాఖ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. మండల వ్యవసాయాధికారి జి.శుభకర్ రబీలో మండలంలో రైతులు ప్రధానంగా పప్పుశెనగ సాగు చేస్తారని రుతుపవనాల వైఫల్యం, నీటి పారుదల సౌకర్యం లేకపోవడంతో పంటకు అవసరమైతేమలేక దిగుబడి గణనీయంగా తగ్గిందని పంటకోత ప్రయోగాల ఫలితాలను తెలియజేశారు.

ఈ సందర్భంగా సెంట్రల్ టీం ముందు రైతులు బి.రామాంజినేయులు, కృష్ణారెడ్డి తదితరులు తమ గోడు వెల్లబోసుకున్నారు. ప్రభుత్వం పంటల బీమా ప్రీమియం తామే చెల్లించామని చెప్పడంతో తాము కట్టలేదని దీంతో తమకు బీమా పరిహారం కూడా అందకుండా పోయిందన్నారు. పంటలు చేతికందకపోవడంతో పశువులకు మేత కూడా కరువైందని ఒక ట్రాక్టర్ వరిగడ్డిను కణేకల్లు తదితర ప్రాంతాల నుండి 9,000 రూపాయలు పెట్టి కొనగోలు చేస్తున్నామని పశువులకు సరిపడా గ్రాసాన్ని సరఫరా చేయాలని, ఫసల్ బీమాను వర్తింపజేయాలి కోరారు. పలువురు మాట్లాడుతూ ఈ వేసవిలో తీవ్రమైన తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నామని తుంగభద్ర జలాశయం నుండి వచ్చిన నీటిని సకాలంలో పీఏబీఆర్, ఇతర రిజర్వాయర్లు, సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను నింపుకోవడంతో అధికారుల నిర్లక్ష్యం, వివిధ స్కీముల్లో పనిచేసే కార్మికులకు క్రమం తప్పకుండా జీతాలు చెల్లించకపోవడంతో వారు నెలకోమారు సమ్మెలు చేయడం, నిత్యం ఎక్కడ పడితే అక్కడ తాగునీటి పైప్‌లైన్లు పగిలిపోతుండటంతో పక్షం, నెలరోజులకు ఒకసారి కూడా నీటి సరఫరా సక్రమంగా జరుగడంలేదనా ్నరు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్‌కార్డు కల్గిన కూలీకు ఏడాదికి 100 రోజులున్న పనిదినాలు పెంచాలని ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానంచేయాలని రైతులు కోరారు. రైతులు చెప్పిన అంశాలపై ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం నమోదు చేసుకుంది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ సుబ్రమణ్యం, భూగర్భ జలవనరులశాఖ డిప్యూటీ డైరెక్టర్ తిప్పేస్వామి, డీడబ్ల్యూఎంఏ ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఉద్యానశాఖ డిప్యూటీ డైరెక్టర్ రఘునాథరెడ్డి, ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ ఫిరోజ్‌ఖాన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హేసాన్‌బాషా, ఏడీఏ పద్మజ, ఏఓ శుభకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఫమిదా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### అడుగంటిన నింబగల్లు సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల పరిశీలన:

మండల పరిధిలోని నింబగల్లు గ్రామంవద్దగల సీపీడబ్ల్యూ స్కీమ్‌కు చెందిన నీరులేక పూర్తిగా అడుగంటిపోయిన సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం లీడర్, జాయింట్ సెక్రటరీ, సీఈఓ, పి.ఎం.ఎఫ్.బి.వై డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండర్ ఫార్మర్స్ వెల్ఫేర్ రితేష్ చౌహాన్, డీటీఈ ఆఫ్ ఆయిల్ సీడ్స్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ డా॥పొన్నుస్వామి, ఎంఎంసీఎస్సీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ సునీల్ దూబే, జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌తో కూడిన బృందం పరిశీంచింది. ఈ సందర్భంగా టీం లీడర్ ఇతర సభ్యులు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హేసాన్‌బాషాతో పలు అంశాలపై ఆరా తీశారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో నీరు పూర్తిగా అడుగంటిపోవడానికిగల కారణాలు, ఇప్పుడు ప్రజలకు నీటిని ఎక్కడి నుండి ఎలా ఎన్నిరోజులకు ఒకసారి సరఫరా చేస్తున్నారు అనే అంశాలపై వివరాలను తెలుసుకొని నమోదు చేసుకున్నారు.



కరువు బృందానికి వాస్తవ పరిస్థితులు వివరిస్తున్న రైతులు



ఉరవకొండ మండల పరిధిలోని నింబగల్లు గ్రామంవద్దగల నీరులేక అడుగంటిపోయిన సమ్మర్ స్టోరేజీ ట్యాంకును పరిశీలిస్తున్న బృందం

## ప్రజలకు మెరుగైన సేవలు అందించండి

-మండల ప్రజా పరిషత్ అధికారి జి.వి.సుబ్బరాజు

ఉరవకొండ, జూన్ 20 ప్రభాతవార్త



సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లతో మాట్లాడుతున్న ఎంపీడీఓ జి.వి.సుబ్బరాజు



పెద్ద కౌకుంట్ల-1 సచివాలయంలో సిబ్బందికి సూచనలిస్తున్న ఎంపీడీఓ జి.వి.సుబ్బరాజు

సచివాలయాలకు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జి.వి.సుబ్బరాజు సూచించారు. గురువారం ఆయన స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించి వారికి పలు సూచనలు చేశారు. సెక్యూరిటీ బేస్డ్ సర్టిఫికేట్ల వాడుకలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రతి సచివాలయం నుండి ప్రతి రోజూ కనీసం 10 ఈ-సర్వీసెస్‌లను డెలివరీ చేయాలని, రోజూ ఉదయం 10 గంటలలోగా విధిగా బయో మెట్రిక్ హాజరు వేయాలని సూచించారు. అంతకుముందు ఎంపీడీఓ మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల-1, రాకెట్ల, చిన్నముష్టూరు గ్రామ సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి జీఎడబ్ల్యూఎస్ డిపార్టుమెంట్లకు సంబంధించిన వివరాలను సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలన అధికారి జయరాములు, ఆయా సచివాలయాల కార్యదర్శులు వెంకటేశులు, నాగభూషణ, గౌతమి, డిజిటల్ అసిస్టెంట్లు నూర్ మహమ్మద్, నాగవేణి, మస్తాన్, మహమ్మద్ షమీర్ సయ్యద్, ప్రసన్న, నూర్‌బాషా, ఎర్రిస్వామి, అహ్మద్, శ్రీకాంత్, సాగర్‌కుమార్, సునీత, పరమేష్ నాయక్, తేజేష్, మహబూబ్‌బాషా, రోజా, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ అనాథలు, పిల్లలకు దుప్పట్లు పంపిణీ

-యువత విద్య, ఉపాధికి సహకారం అందిస్తామన్న ట్రస్టు ప్రతినిధులు

ఉరవకొండ, జూన్ 20 ప్రభాతవార్త



వృద్ధ అనాథలకు దుప్పట్లను పంపిణీ చేస్తున్న మల్లెల వరలక్ష్మి ట్రస్టు ప్రతినిధులు

పట్టణంలోని విఠల్ రుక్మిణీ విజయ వృద్ధ అనాథాశ్రమంలోని వృద్ధ అనాథలకు, రాజమ్మ చిన్నపిల్లల అనాథాశ్రమంలో అనాథ పిల్లలకు మల్లెల వరలక్ష్మి ట్రస్టు గురువారం దుప్పట్లను పంపిణీ చేసింది. దివంగత మల్లెల వరలక్ష్మి 3వ వర్ధంతి సందర్భంగా ఆశ్రమాలకు చేరుకున్న ట్రస్టు ప్రతినిధులు వారికి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్టు ద్వారా యువత విద్య, ఉపాధి కోసం సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ జాయింట్ కమీషనర్ మల్లెల.శివప్రసాద్, ట్రస్టు గౌరవాధ్యక్షులు డా॥ఎన్.రంగస్వామి, అధ్యక్షులు మల్లెల ఫణీంద్ర, కార్యదర్శి సింగాడి దుర్గప్రసాద్, ఆశ్రమాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రులకు అప్పగింత

-పోలీసులు, ఆపద్బాంధవ ట్రస్టుకు అభినందనలు

ఉరవకొండ, జూన్ 20 ప్రభాతవార్త



తండ్రివద్దకు చేరిన బాలుడు

పట్టణానికి చెందిన రాత్రి వేళలో బస్టాండ్ ప్రాంతంలో ఒంటరిగా తిరుగుతున్న తప్పిపోయిన బాలుడిని ఉరవకొండ పోలీసులు, ఆపద్బాంధవ ట్రస్టు గురువారం తండ్రి వద్దకు చేర్చారు. వివరాల్లోకి వెళితే...బుధవారం రాత్రి బస్టాండ్ ప్రాంతంలో తిరుగుతున్న బాలుడిని సీఐ సురేష్‌బాబు, ఎస్ఐ రాఘవేంద్రప్ప, కానిస్టేబుల్ కులశేఖర్‌రెడ్డి గమనించి బాలుడిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి భోజనంపెట్టి అక్కడే పడుకోబెట్టారు. ఉదయం బాలుడి ఆచూకీ కోసం ఆపదా బాంధవ ట్రస్టు ఛైర్మెన్ వేల్పుల మురళికు సమాచారం చేరవేయగా ట్రస్టు సభ్యులు రంగంలోకి దిగి బాలుడి కుటుంబ సభ్యులను గుర్తించారు. బాలుడికి తండ్రి, ఇద్దరు అన్నలు, ఒక తమ్ముడు ఉన్నాడని తల్లిలేదని వారు ఇందిరానగర్‌లో ఉంటారని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు బాలుడి తండ్రిను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి బాలుడిని ఆయనకు అప్పగించి పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని కౌన్సిలింగ్ నిర్వహించారు. బాలుడి కుటుంబం వివరాలను తెలుసుకున్న ఆపద్బాంధవ ట్రస్టు సభ్యులను సీఐ, ఎస్ఐలు అభినందించారు.

## మహిళా సంఘాలకు విరివిగా రుణాలు ఇవ్వండి

-ఎల్‌డీఎంను కోరిన బంజారా సంఘం



లీడ్ బ్యాంకు మేనేజర్ నరసింగారావుతో మాట్లాడుతున్న బంజారా సంఘం నాయకుడు సుబ్రమణ్యంనాయక్

ఉరవకొండ, జూన్ 20 ప్రభాతవార్త

స్వయం సహాయక సంఘాలకు బ్యాంకుల ద్వారా విరివిగా రుణాలు అందించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ నరసింగారావును బంజారా సంఘం నాయకులు ఎస్.కె.సుబ్రమణ్యంనాయక్ కోరారు. జేఎంఎల్‌బీసీ సమావేశంలో పాల్గొనడానికి గురువారం ఉరవకొండకు వచ్చిన సందర్భంగా ఆయన్ను కలిసి ఈ మేరకు విన్నవించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాలకు చెందిన సంఘాలకు జీవనోపాధుల మెరుగునకై బ్యాంకుల ద్వారా చేయూతనందించాలని కోరారు.

## కొనకొండ్ల సీహెచ్‌సీ, వజ్రకరూరు పీహెచ్‌సీలను తనిఖీ చేసిన జిల్లా మలేరియా అధికారి

-ప్రతిరోజూ ఓపీ, జ్వరపీడితుల సంఖ్య, ల్యాబుల్లో పరీక్షల నిర్వహణ రికార్డుల పరిశీలన



కొనకొండ్ల సీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా మలేరియా అధికారి డి.ఓబులు

ఉరవకొండ, జూన్ 20 ప్రభాతవార్త

వజ్రకరూరు మండలంలోని కొనకొండ్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్, వజ్రకరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా మలేరియా అధికారి డి.ఓబులు తనిఖీ చేశారు. కొనకొండ్ల సీహెచ్‌సీలో వైద్యాధికారులు తేజ ప్రతిమలతో మాట్లాడి ఆసుపత్రిలో ఓపీ సంఖ్య ఎంతమంది రోగులు వస్తున్నారు, అందులో జ్వరపీడితులు ఉందరు, ల్యాబ్‌లో పరీక్షలు,



సిబ్బందికు సూచనలిస్తున్న జిల్లా మలేరియా అధికారి డి.ఓబులు

రక్తపూతల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వజ్రకరూరు పీహెచ్‌సీను తనిఖీచేసి వైద్యాధికారి డాక్టర్ సర్ధార్‌తో వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎంఓ డి.ఓబులు మాట్లాడుతూ దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులని దోమల ద్వారా మలేరియా, బోదకాలు, డెంగ్యూ, మెదడువాపు, చికున్ గున్యా వ్యాధులు వస్తాయని వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. మలేరియా వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా కొనకొండ్లలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా సహాయ అధికారి సత్యనారాయణ, ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి, డాక్టర్ లలిత, ఆరోగ్య విస్తరణ అధికారి గురుప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, సూపర్‌వైజర్లు సుశీలమ్మ, నాగశంకర్, డీఎంఎఫ్ఓ కార్యాలయం అధికారి రాఘవేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోగులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

-డీసీహెచ్‌ఎస్ పాల్ రవికుమార్, డీఎంహెచ్‌ఓ భ్రమరాంబ

-ఉరవకొండ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ



విచారణ జరుపుతున్న డీసీహెచ్‌ఎస్ పాల్ రవికుమార్, డీఎంహెచ్‌ఓ భ్రమరాంబ

ఉరవకొండ, జూన్ 20 ప్రభాతవార్త

వైద్యులు, సిబ్బంది ఎవరైనా ఆసుపత్రికి వచ్చే రోగులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ (డీసీహెచ్‌ఎస్) డాక్టర్ పాల్ రవికుమార్, డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ (డీఎంహెచ్‌ఓ) డాక్టర్ భ్రమరాంబదేవి స్పష్టం చేశారు. ఉరవకొండ పట్టణానికి చెందిన జ్వరంతో ఇన్‌పేషెంట్‌గా చేరిన రోగిపట్ల డ్యూటీ డాక్టర్, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఒక టీవీ ఛానల్‌లో వచ్చిన ట్రోలింగ్‌పై వారు జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ ఆదేశాల మేరకు విచారణ చేయడానికిగాను ఉరవకొండ పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎల్లోజీ, డ్యూటీ డాక్టర్ రాజేష్, సిబ్బందిని డీసీహెచ్‌ఎస్ విచారించి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా డీసీహెచ్‌ఎస్ పాల్ రవికుమార్ విలేఖరులతో మాట్లాడుతూ డ్యూటీ డాక్టర్‌ను విచారించగా రోగి తాము ఇన్ పేషెంట్‌గా ఉండమని చెప్పడంతో వైద్యం చేసి పంపామని చెప్పారని, రోగిను అడిగితే తమకు ఇన్‌పేషెంట్‌గా అడ్మిషన్ ఇవ్వలేదని చెప్పారని వీటిని రికార్డు చేసుకొని సమగ్ర నివేదికను కలెక్టర్, జాయింట్ కలెక్టర్లకు అందజేస్తామన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులపట్ల వైద్యులు, సిబ్బంది ఎవరైనా అమర్యాదగా ప్రవర్తించినా, సరైన వైద్యం అందించకపోయినా వారిపై చర్యలు తప్పవన్నారు.

## వ్యవసాయానికి ఉపాధి పనులు అనుసంధానం హర్షణీయం

- మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌గుప్త



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

గుత్తి, జూన్ 20 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం రైతాంగానికి ఆర్థికంగా చేయూతనిచ్చే రీతిలో వ్యవసాయానికి ఉపాధి పనులు అనుసంధానం చేయడం హర్షణీయమని మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌గుప్తా పేర్కొన్నారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తద్వారా కూలీల రూనేనా రైతాంగం పై అదనపు ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతందున్నారు. నూతన ఎమ్మెల్యేగా ఎంపికైన గుమ్మనూరు జయరాంకు ఆయన అభినందనలు తెలుపుతూ గుత్తి చెరువును సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుగా మార్చి తాగునీరు సమస్య తీర్చాలని సూచించారు. సమావేశంలో వలిసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదికి నివాళి

గుత్తి, జూన్ 20 ప్రభాతవార్త



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే

గుత్తి ఆర్.ఎస్.కు చెందిన మహిళ న్యాయవాది, వైకాపా రాష్ట్ర నాయకురాలు నిర్మలారెడ్డి (45) గురువారం మృతి చెందారు. గత కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతుండేది. ఈమె మృతిపట్ల మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి, కన్వీనర్ హుస్సేన్‌పీరా, న్యాయవాదులు తమ సంతాపం వ్యక్తం చేశారు.

## భక్తి శ్రద్ధలతో గంధం మహోత్సవ వేడుకలు

అనంతపురం కల్చరల్, జూన్ 20 ప్రభాతవార్త



బుక్కరాయసముద్రం మండల పరిధిలోని చెరువుకట్టపై వెలిసిన హజరత్ సయ్యద్ ఖాదర్ మెహిద్దీన్ షా ఖాదిరి స్వామివారి 140వ వార్షిక గంధం, ఉరుసు మహోత్సవాలు గురువారం రాత్రి వైభవంగా ప్రారంభయ్యాయి. గంఘం పూల పల్లకి అనంతపురం పాతవూరు వద్ద ఉన్న మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మహబూబ్ సాబ్ ఇంటి నుండి పూల చాందిని డెకరేషన్లు, ఫకీర్ల జల్సాలతో ఊరేగింపు సాగింది. బనగానపల్లెకు చెందిన హజరత్ సయ్యద్ అహ్మద్ బాదుషా స్వామి తనయులు సద్గురువులు డా. హజరత్ సయ్యద్ హుస్సేన్ బాద్‌షా ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఈ ఉత్సవాలను హమ్‌దర్ద్ దర్గా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. గంధం ఉత్సవ వేడుకలలో భాగంగా బుధవారం రాత్రి చెరువు కట్టపై వెలసిన దర్గాలో భక్తాదులు, ప్రజలు తమ మొక్కుబడులను చెలించుకొని దైవ ప్రార్థనలు నిర్వహించారు. దర్గా వద్ద పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, అన్నదానం నిర్వహించారు. శుక్రవారం రాత్రి ఖవ్వాలి కార్యక్రమం జరగనున్నట్లు దర్గా కమిటి సభ్యులు తెలిపారు.

## ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ చొరవతో రోడ్డుకు మహర్దశ

మడకశిర జూన్ 20 ప్రభాతవార్త;

గత ఐదు సంవత్సరాలుగా అంబేద్కర్ కూడలిలో ఉన్న గుంతలు పడ్డ రోడ్డును గత ప్రభుత్వం మరమ్మత్తులు చేయకుండా అలాగే వదిలేసింది.కానీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే గత రెండు రోజులు పట్టణమంతా తిరిగి పట్టణవాసుల కష్టాలను గుర్తించి సమస్యలను పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. హామి ఇచ్చిన రెండు రోజులలనే సమస్యలకు పరిష్కారంచూపడం ప్రారంభించారు. వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండాలనే సదుద్దేశంతో ప్రజలకు రవాణా సౌకర్యం బాగుండాలని మాజీఎమ్మెల్సీ గుండుమలతిప్పేస్వామి ఎమ్మెల్యే ఎంఎస్.రాజు చొరవతో గురువారం గుంతల పడ్డ రోడ్లను మరమ్మత్తులు చేశారు.



రోడ్డుకు మరమ్మత్తులు చేస్తున్న దృశ్యం

## ఎమ్మెల్యే మాటను శిరసావహిస్తాం-డైరీ నిర్వాహకులు



పాల డైరీ నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ(పాత చిత్రం)

మడకశిర జూన్ 20 ప్రభాతవార్త;

మడకశిర నియోజకవర్గ ప్రజల కోసం ఎమ్మెల్యే ఎంఎస్.రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు గత మూడురోజుల క్రితం మధుగిరి రోడ్డులోని పాల డైరీని సందర్శించి డైరీ నిర్వహకులని వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ముఖ్యంగా మడకశిర నియోజకవర్గంలోని రైతులతో మాత్రమే పూర్తిస్థాయిలో పాలను సేకరించాలని బయట నుండి ఒక్క లీటరు కూడా ఇక్కడికి తీసుకురాకూడదని మా ప్రజలకు అన్యాయం జరగకూడదని డైరీ అధికారులకు తెలిపారు. వెంటనే సిబ్బంది బయటి నుండి వస్తున్న 3000 లీటర్ల పాలను నిలిపివేస్తూ మడకశిర ప్రాంతంలోని పాలను మాత్రమే తీసుకొంటామని వారికి మెరుగైన సేవలు అందిస్తామని వారు తెలియజేశారు.

## ఘనంగా అశ్వర్థరామప్ప జన్మదిన వేడుకలు

మడకశిర జూన్ 20 ప్రభాతవార్త;



కేక్ కట్ చేస్తున్న అశ్వర్థరామప్ప

పట్టణంలోని సాయి దెవరవర్స్ అశ్వర్ధరామప్ప 54వ జన్మదిన వేడుకలను గురువారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. స్థానిక సాయి దెవలపర్స్ కార్యాలయంలో ఆయన అభిమానులు కేక్ తెచ్చి ఆయన చేత కేక్‌ను కట్ చేయించి కేక్‌ను అందిరికి పంచిపెట్టారు. అనంతరం అశ్వర్థరామప్పకు ఆయన అభిమానులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

## ఘనంగా నారా భువనేశ్వరీ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల

మడకశిర జూన్ 20 ప్రభాతవార్త;

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరీ జన్మదిన వేడుకలను మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, గురువారం స్థానిక ఆర్‌అండ్‌బి విశ్రాంతి భవనంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నారా భువనమ్మ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి అందిరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బేగార్లపల్లి రవి, ఓబులేశు, మాధవరాజు, భక్తర్, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం కరువు పరిస్థితులపై కేంద్ర కరువు బృందానికి వినతిపత్రం

-కళ్యాణదుర్గం ప్రాంతంలో సాగునీరు-తాగునీటి సమస్యలు తీర్చాలని విజ్ఞప్తి

కళ్యాణదుర్గం, జూన్ 20 ప్రభాతవార్త



కేంద్ర కరువు పరిశీలన బృందానికి కళ్యాణదుర్గం కరువుపై వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని తనయుడు యశ్వంత్

కరువుకు కాణాచి అయిన కళ్యాణదుర్గంలో ప్రతి ఏటా తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్నాయని, కరువు పిలిస్తే పలుకుతుందని, పంటలు పండించలేక నష్టాల్లో ఉన్న కరువు రైతులను అదుకునేందుకు సాగునీరు-తాగునీరు సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో కేంద్ర కరువు బృందం చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తనయుడు యశ్వంత్ చౌదరి కేంద్ర కరువు బృందం ప్రతినిధులకు వినతిపత్రం అందజేసారు. అనంతపురం జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను అధ్యయనం చేసేందుకు స్థానిక అర్‌డిఓ రాణి సుస్మితతో కలసి కేంద్ర కరువు పరిశీలనాబృందం అధికారులు గురువారం కణేకల్లు ప్రాంతంలోని సొల్లాపురం గ్రామంలో పర్యటిస్తున్నారన్న సమాచారం అందుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తనయుడు యశ్వంత్ చౌదరి, తండ్రి శాసనసభకు హాజరు అవుతున్న నేపథ్యంలో తండ్రి తరపుడు కేంద్ర కరువు బృందాన్ని కలుసుకుని కళ్యాణదుర్గం కరువుపై అంగ్రంలో అనర్గళంగా మాట్లాడుతూ కేంద్ర బృందానికి పలు రైతుల సమస్యలు, కరువు కారణంగా రైతులు,ప్రజలు పడుతున్న బాధలను కూలంకుషంగా వివరించారు.అనంతరం కేంద్ర కరువు బృందం అన్ని సమస్యలు విని, ఒక నివేదిక ఇవ్వాలని కోరగా, అప్పటికే పూర్తీ వివరాలతో రూపొందించిన వినతిపత్రాన్ని అందజేసారు. తండ్రి లేకపోయినా తనవంతు బాధ్యతతో యశ్వంత్ చౌదరి కరువుపై స్పదించిన తీరుపట్ల ప్రజలు, పార్టీ నాయకులు ప్రశంసించారు.

## యస్‌సి హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎంపిడిఓ,యంఈఓ

బ్రహ్మసముద్రం జూన్ 20 ప్రభాతవార్త,



హాస్టల్ తనిఖీ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోవున్న యస్‌సి బాలుర హాస్టల్‌ను గురువారం ఎంపిడిఓ దాసానాయక్, యంఈఓ ఓబుళపతి హాస్టల్‌లోని వసతులను పరిశీలించారు అనంతరం విద్యార్థుల హాజరు విద్యార్థులకు అందిస్తున్న భోజనంను పరిశీలించారు.విద్యార్థులకు అవసరమైన వసతులను విద్యార్థులను అడిగి తెలుసుకొన్నారు విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకొనే బాత్‌రూంలను పరిశీలించి హాస్టల్ అభివృద్ధికి ఏఏ పనులు చేయాలో వార్డన్ శ్రీనివాసులను అడిగి తెలుసుకోన్నారు.

## గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సంస్థ కార్యదర్శి పి.రమా



గ్రంథాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమా

డి.హీరేహాళ్, జూన్ 20 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయాన్ని గురువారం గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రంథాలయం పన్నువసూలు గురించి ఈఓపిఆర్డీ తో చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని హెచ్.ఉషారాణి మరియు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రంథాలయాన్ని పరిశీలించిన ఎంపిడిఓ.....

డి.హీరేహాళ్ మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయాన్ని గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపిడిఓ) జి.రఘునాథ్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని పుస్తకాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠకులకు, విద్యార్థులకు అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన పుస్తకాలు గ్రంథాలయంలో ఉన్నాయని, వాటిని ప్రజలందరూ సద్వినియోగం పరుచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి సిబ్బంది మరియు గ్రంథాలయ అధికారిని హెచ్.ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను తనిఖీ చేస్తున్న ఎంపిడిఓ రఘునాథ్

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

గోరంట్ల జూన్ 20 ప్రభాతవార్త

గోరంట్ల మేజర్ పంచాయితీలో గల సింగిరెడ్డిపల్లి గ్రామ టిడిపి కార్యకర్త ఎంఎస్ సురేష్ కుమార్తె ప్రణీత పుట్టినరోజు సందర్భంగా గురువారం గ్రామంలోని ఎంపిపి పాఠశాల విద్యార్థులకు టిడిపి పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథ్ రెడ్డి పులేరు సుబ్రమహ్యం చేతుల మీదుగా పుస్తకాలు,పెన్నులు అందజేశారు.సురేష్ సేవాభావాన్ని కనబరుచడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కమతం శేఖర్,సన్నారెడ్డి,డికె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక వార్తలు

## ఉపరాష్ట్రపతిని కలుసుకున్న కేంద్రమంత్రి కుమారస్వామి

ఢిల్లీ, జూన్20,ప్రభాతవార్త ప్రతినిధి



ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకర్‌ను కలుసుకున్న కుమారస్వామి

కేంద్రంలో నూతన ఉక్కు భారీ పరిశ్రమలశాఖ మంత్రిగా ఆధికారం స్వీకరించిన హెచ్‌డి.కుమారస్వామి గురువారం ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకర్‌ను భేటి చేశారు.ఆయన నుంచి ఆశీర్వాదం పొందారు.ఈసందర్భంగా ఉపరాష్ట్రపతి తన తండ్రి మాజీ ప్రధాని హెచ్‌డి.దేవెగౌడ ఆరోగ్యం గురించి వాకబు చేశారని ఆయనకు కర్ణాటక తరపున ధన్యవాదాలు తెలియజేశానని కుమారస్వామి చెప్పారు.

## అపార్టుమెంట్ పైనుంచి కిందపడి మాజీ క్రికెటర్ ఆత్మహత్య

బెంగళూరు,జూన్20,ప్రభాతవార్త ప్రతినిధి



మృతి చెందిన మాజీ క్రికెటర్ (ఫైల్‌ఫోటో)

బెంగళూరులో గురువారం ఒక సర్వీస్ అపార్టుమెంట్ వద్ద మాజీ క్రికెటర్ మృతి చెందారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు భారత క్రికెట్ టీం మాజీ క్రికెటర్ కన్నడిగుడు డేవిడ్ జాన్సన్ (52) ఇక్కడి కొత్తనూరులోని ఎస్‌ఎల్‌వి ప్యారడైజ్ అనే అపార్టుమెంట్ నాల్గో అంతస్తు నుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకున్నారు.ఈయన గతంలో ఇండియన్ క్రికెట్ జట్టులో ఆడారు. పోలీసులు స్థలానికి వచ్చి మృత దేహాన్ని ఆసుపత్రికి తరలించారు.ఈమేరకు కేసు నమోదు చేసుకున్నారు.డేవిడ్ జాన్సన్ ఆత్మహత్యకు కారణాలు తెలియలేదు.

## పెట్రోల్ ధరల పెంపును నిరసిస్తూ బెంగళూరు బిజెపి సైకిల్‌జాథా

బెంగళూరు,జూన్20,ప్రభాతవార్త ప్రతినిధి



సైకిల్‌జాథాలో పాల్గొన్న బిజెపి అధ్యక్షుడు విజయేంద్ర తదితరులు

కర్ణాటక సర్కారు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచటాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష బిజెపి గురువారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ఆందోళనలు నిర్వహించింది. బెంగళూరులో బిజెపి అధ్యక్షుడు విజయేంద్ర నాయకత్వంలో వందలాది నిరసనకారులు మల్లేశ్వరంలోని బిజెపి కార్యాలయం నుంచి మహాత్మగాంధీ రోడ్డు వరకు సైకిల్‌జాథాను నిర్వహించారు.సర్కారు వెంటనే పెట్రోల్ ధరలపెంపు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఊరేగింపుగా వారంతా నినాదాలు ఇస్తూ సైకిళ్ల తొక్కారు.సిద్దరామయ్య ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచి సామాన్యులపైన భారం వేసిందని విజయేంద్ర ఆరోపించారు. సంక్షేమపథకాల కోసం పన్నులు పెంచామని చెబుతున్న సర్కారు కొద్దిపాటి నిధుల సేకరణకు సామాన్యులపై భారం వేయటం తగదన్నారు.సర్కారు పేదలకు ఒకవైపు ఆర్థిక సాయం ఇస్తున్నామని చెబుతూనే మరో పక్క అదే పేదల జేబుల నుంచి పన్నుల పెంపు పేరిట సొమ్ముదోచుకుంటుందని ఆరోపించారు. సర్కారుకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే పెట్రోల్ ధరలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.పెట్రోల్ డీజిల్ ధరల పెంపును రద్దు చేసే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని విజయేంద్ర చెప్పారు.

## కొడగు జిల్లాలో భారీ వానలకు కూలిపోయిన హోటల్ బిల్డింగ్

### - శిథిలాల నుంచి ఇద్దరు రక్షణ

కొడగు,జూన్20,ప్రభాతవార్త ప్రతినిధి



కూలిపోయిన హోటల్ బిల్డింగ్ వద్ద గుమికూడిన ప్రజలు

కొడగు జిల్లాలోని మడికేరి సమీపంలోని గోణి కొప్పలు టౌన్‌లో గురువారం ఉదయం ఉన్నట్టుండి ఒక హోటల్ బిల్డింగ్ కుప్పకూలిపోయింది. ఈ హోటల్‌లో ఆంబూరు బిరియాని సెంటర్ అనే హోటల్ నిర్వహిస్తున్నారు. ఉదయం ఉన్నట్టుండి హోటల్ కట్టడం కూలిపోవటంతో భవనం శిధిలాల కింద పదిమంది చిక్కుకుని పోయారు. ఈలోగా స్థానికులు హోటల్‌భవనం శిధిలాల నుంచి ఇద్దరు యువకులను బయటకు తీశారు.భవనం శిధిలాల కింద ఇంకా పలువురు వ్యక్తులు ఉన్నారని బాధితులు చెప్పారు.జిల్లా పోలీసులు వెంటనే స్థలానికి వచ్చి రెస్క్యూ ఆపరేషన్ మొదలు పెట్టారు.శిధిలాల తొలగింపు కొనసాగుతుంది.ఈ భవనం నిర్మించి చాలా కాలం కావటం మరియు ఇటీవల మడికేరి ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు పలు కట్టడాలు నానిపోయి కూలిపోతున్నాయి.ఇలాగా ఆంబూరు బిరియాని హోటల్ కూడా కూలిపోయింది.

## హాసన్‌టౌన్‌లో పట్టపగలు శూటౌట్ ఇద్దరు అగంతులు మృతి

హాసన్,జూన్20,ప్రభాతవార్త ప్రతినిధి,



హాసన్‌లో రివాల్వర్‌తో కాల్చుకుని మృతి చెందిన అగంతుకులు.కారు.

హాసన్ పట్టణంలో గురువారం మధ్యాహ్నం తుపాకుల మోత కలకలం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు హాసన్ పట్టణంలోని హోయసళ నగర్‌లో ఇవాళ మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఒక కారులో ఒక నివేశనం వద్దకు వచ్చిన అగంతుకులు కొద్దిసేపట్లోనే ఎదురుబదురు రివాల్వర్లతో కాల్చుకుని మృతి చెందారు. ఈసంఘటన పట్టపగలు జరగటంతో హోయసళ నగర్ ప్రజలు ఆటంకానికి గురయ్యారు.కాల్పులు జరిగిన కొద్ది సేపటికి ప్రజలు అక్కడికి వచ్చి చూడగా రోడ్డుపైన ఒకరి మృత దేహం,కారులో మరోకరి మృత దేహం కనిపించాయి. కారు కొడగుకు చెందిన రిజిస్ట్రేషన్ నంబరుతో ఉంది. ఆస్తికి సంబంధించి చర్చలకు వచ్చిన వ్యక్తులు పరస్పరం కాల్పులకు దిగటంతో మృతి చెందారని హాసన్ ఎస్పీ సుజితా మహమద్ చెప్పారు.ఇది ఆస్తి కోసం జరిగిన హత్యలా లేక ప్రత్యర్థులు జరిపిన కాల్పుల హత్యలా అనేది పోలీసులు అనుమానిస్తున్నారు.మృతుల వివరాలు తెలియాల్సి ఉంది.పొరుగు ప్రాంతం నుంచి వచ్చిన అగంతుకులు నిర్జన ప్రదేశంలో చర్చలు జరిపిన సందర్భంలో ఈ కాల్పులు జరిగి ఉంటాయని ప్రజలు అనుమానిస్తున్నారు.

## కన్నడభాష అభివృద్ధి చేసేందుకు అందరూ నడుం బిగించాలి -సిఎం



విధానసౌధ పశ్చిమద్వారం వద్ద కన్నడనాడ దేవత భువనేశ్వరీ బృహత్‌కాంస్య విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సిఎం సిద్దరామయ్య

బెంగళూరు,జూన్20,ప్రభాతవార్త ప్రతినిధి

కన్నడిగులకు అన్నంపెడుతున్న కన్నడభాషను అభివృద్ధి చేసి ప్రోత్సహించేందుకు ప్రతీ కన్నడిగుడు నడుం బిగించాలని సిఎం సిద్దరామయ్య కోరారు.ఆయన గురువారం బెంగళూ రులో కన్నడ సంస్కృతిశాఖ నిర్వహించిన కర్నాటక పేరు మార్పు సువర్ణ ఉత్సవంలో పాల్గొని విధానసౌధ పశ్చిమ ద్వారం వద్ద బృహత్ నాడదేవత భువనేశ్వరీ మాత కాంస్య విగ్రహం స్థాపనకు శంకుస్థాపనచేశారు.అక్కడ జరిగిన సభలో మాట్లాడారు.కన్నడిగులకు గర్వకారణమైె మాతృభాష కన్నడ భాషను కనుమరుగు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతీ కన్నడిగుడిపైన ఉందన్నారు.పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ తమిళనాడు కేరళ లో ఆయా మాతృభాషల్లోను స్థానికులు వ్యవహరిస్తారు.అలాంటి వాతావరణం కర్ణాటకలో నిర్మించాల్సిన అవసరం ఉందని చెప్పారు.వ విధానసౌధ పశ్చిమద్వారం వద్ద నిర్మించే 25అడుగుల కన్నడమాత భువనేశ్వరీ దేవి బృహత్ కాంస్యవిగ్రహాన్ని వచ్చే నవంబర్ 1లోగా నిర్మించాలని అధికారులను ఆదేశించారు.కన్నడరాజ్యోత్సవం నవంబర్ 1 నాటికి భువనేశ్వరీ మాత విగ్రహం సిద్ధం కావాలన్నారు.కార్యక్రమంలో విధానపరిషత్ సభాపతి బసవరాజ హొరట్టి,ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్ కన్నడ సంస్కృతి శాఖ మంత్రి శివరాజు తంగడగి తదితరులు పాల్గొన్నారు.

## చిక్కమగళూరు జిల్లాలో అడవి ఏనుగుల దాడులు పంటలు నష్టపోయిన రైతులు

చిక్కమగళూరు,జూన్20,ప్రభాతవార్త ప్రతినిధి



అడవి ఏనుగులు

చిక్కమగళూరు జిల్లాలోని ఆన వట్టి,ఆ నేగోడు, తొనకె గ్రామాలపైకి సమీపంలోని అడవుల నుంచి ఏనుగుల మంద వచ్చి పంటలను నాశనం చేస్తున్నాయని అక్కడి గ్రామస్తులు గురువారం అధికారులకు ఫిర్యాదు చేశారు.చుట్టు పక్కల అడవుల నుంచి గ్రామాలపైకి దాడి చేస్తున్న ఏనుగులమంద గ్రామ రైతులు సాగుచేసిన అరటి,వక్కలచెట్లు,కాఫీతోటలపై దాడిచేసి పంటను పాడుచేస్తున్నాయని తెలిపారు. అడవి ఏనుగుల మందను పారద్రోలాలని అటవీశాఖ అధికారుల కు మనవి చేసినా కూడా పట్టించుకోలే దని రెరెవన్యూ అధికారులకు తెలిపారు.అక్కడి స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా తమ సమస్యలను పట్టించుకోవటం లేదని రైతులు స్థానిక ప్రజా ప్రతినిధులపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒక పక్క వానలు మరోపక్క ఏనుగుల దాడులతో పలు గ్రామాలు సతమతం అవుతున్నాయని ఆరోపించారు. అధికారులు జోక్యం చేసుకుని ఏనుగుల బెడద నుంచి రైతుల పంటలను కాపాడాలని కోరారు.సుమారు 50ఎకరాల్లో పంట నష్టం జరిగింది.

## చింతామణి తాలూకాలో ఆస్తికోసం అన్నకొడుకును హతమార్చిన దుండగుడు పరారీ

చింతామణి (చిక్కబళ్లాపురజిల్లా),జూన్20,ప్రభాతవార్త ప్రతినిధి

చిక్కబళ్లాపుర జిల్లాలో గురువారం ఒక దుండగుడు ఉమ్మడి ఆస్తికోసం తన అన్న కొడుకునే కడతేర్చి పరారైన ఉదంతం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు చింతామణి తాలూకాలోని నిమ్మకాయలపల్లి గ్రామానికి చెందిన శిరీష మంజునాథ్ దంపతుల ఏకైక కుమారుడు గౌతం(3) అనే చిన్నారిని అతడి బాబాయి ఇవాళ గొంతుకోసి హత్యచేసి పరారయ్యాడు. బాబాయి రంజిత్ తమ ఉమ్మడి ఆస్తికోసమే అన్న కొడుకును హత్యచేసి ఉంటాడని పోలీసులు తెలిపారు. చిన్నారిని హతమార్చిన దుండగుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.ఈమేరకు చింతామణి టౌనులో కేసు నమోదు చేసుకున్నారు.

## పావగడ సోలార్ పార్కు విస్తరణకు భూములిచ్చేందుకు రైతులు సిద్ధం

### - ఎకరాకు 25200 బాడుగ నిర్ణయం

పావగడ (తుమకూరు జిల్లా ),జూన్20,ప్రభాతవార్త ప్రతినిధి



సోలారు పార్కువిస్తరణ సమావేశంలో పాల్గొన్న రైతులు అధికారులు.

తుమకూరు జిల్లా పావగడలో ప్రభుత్వం నిర్మించిన అతిపెద్ద సోలార్‌పార్కులో విస్తరణ కోసం పలు గ్రామాల రైతులు తుమకూరు జిల్లాధికారి సమక్షంలో తమ అనుమతిని ఇచ్చారు.వివరాల్లోకి వెళితే ఆసియాలోనే అతిపెద్ద సోలార్‌పార్కు తుమకూరు జిల్లా పావగడ తాలూకాలో ఉంది. ఇక్కడ సుమారు రెండు వేల ఎకరాల్లో సోలార్ పార్కున అభివృద్ధి చేశారు.ఈ పార్కు విస్తరణ కోసం అధికారులు ప్రయత్నించగా రాపటే గ్రామ పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల రైతులు తమ భూములను ఎకరా 25200రూపాయలకు అద్దెకు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు.వాస్తవంలో సదరు రైతులు 35వేల రూపాయల అద్దెను డిమాండ్ చేయగా ఇతర గ్రామాల్లో అధికారులు సేకరించిన భూములకు మాదిరిగానే ఇక్కడ కూడా బాడుగ ఇచ్చేందుకు సంసిద్దతను తెలియజేశారు.రాపటే చుట్టుపక్కల ఉన్న తిరుమణి,వళ్ళూరు గ్రామ పంచాయతీల పరిధిలోని పదివేల ఎకరాల్లో సోలారు పార్కు విస్తరణకు భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకు వచ్చారు. పైన పేర్కొన్న గ్రామ పంచాయతీలు మరియు రాపటే గ్రామపంచాయతీలోని నాగేనహళ్లి,నాగేనహళ్లి తాండా,రెడ్డివాళ్లపల్లి,అప్పాజిహళ్లి, బుగడూరు, హుసేన్‌పుర గ్రామాల రైతులు తమ భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు.తిరుమణి సోలారు పార్కు మాదిరిగానే సోలారు పార్కు విస్తరణకు రైతులు ముందుకు అనుమతులు ఇచ్చారు.కార్యక్రమంలో తుమకూరు జిల్లా కలెక్టర్ శుభ కళ్యాణ్, స్థానిక ఎంఎల్ఎ మాజీ ఎంఎల్ఎ వెంకట రమణప్ప పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సుజల స్రవంతి త్రాగనీటి పథకానికి భూమి పూజ చేసిన సర్పంచ్ సువర్ణ అశ్వర్ధరెడ్డి

గోరంట్ల జూన్ 20 ప్రభాతవార్త

పెనుకొండ నియోజకవర్గంలోని గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయితీ,జక్కసముద్రం గ్రామంలో ఎన్టీఆర్ సృజల స్రవంతి త్రాగునీటి పథకానికి ముఖ్యఅతిధులుగా సర్పంచ్ సువర్ణ అశ్వర్ధరెడ్డి,ఉపసర్పంచ్ కమలాకర్‌రెడ్డి,పంచాయితీ సెక్రటరీ సంయుక్త వెల్ఫేర్ అసిస్టెంట్ వవన్‌కుమార్,ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరి మిత్ర గంగాధర్ పాలసముద్రం పంచాయితీ టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



భూమి పూజచేస్తున్న సర్పంచ్ సువర్ణ అశ్వర్ధరెడ్డి.

## రేణుకాస్వామి హత్య కేసులో సినీహీరో దర్శన్‌కు పోలీసు కస్టడి కొనసాగింపు

బెంగళూరు,జూన్20,ప్రభాతవార్త ప్రతినిధి

రేణుకాస్వామి హత్య కేసులో సినీహీరో దర్శన్ అతడి ముగ్గురు అనుచరులకు పోలీసు కస్టడి కొనసాగిస్తూ బెంగళూరు ఆర్థికనేరాల కోర్టు గురువారం ఆదేశించింది.ఇదే కేసులో ఎ1 ముద్దాయిగా ఉన్న పవిత్రాగౌడ మరో పదిమందికి న్యాయస్థానం వచ్చే జూలై 4వ తేదీవరకు న్యాయాంగ కస్టడికి అప్పగిస్తూ న్యాయమూర్తి విశ్వనాథ్ గౌడర్ ఆదేశించారు.రేణుకాస్వామి హత్యకేసులో దర్శన్‌అండ్ గ్యాంగ్ 20మంది గత పదిరోజులుగా బెంగళూరు పోలీసుల కస్టడిలో ఉన్నారు.

## కర్ణాటకలో 7 వేల కిలోమీటర్ల గ్రామీణ రోడ్లకు మహర్దశ

### - రూ.5వేల కోట్లతో అభివృద్ధికి కేబినెట్ ఆమోదం

బెంగళూరు,జూన్20,ప్రభాతవార్త ప్రతినిధి



న్యాయశాఖ మంత్రి హెచ్‌కె.పాటిల్

కర్ణాటకలోని గ్రామీణ ప్రాంతాల రహదారులను ఉన్నతీకరించి నిర్వహించేందుకు సర్కారు ప్రగతి పథ కార్యక్రమాన్ని అమలుచేయ నుంది. దీనికి రాష్ట్ర మంత్రివర్గం అనుమతి ఇచ్చింది. బెంగళూరులో గురువారం ముఖ్యమంత్రి సిద్దరామయ్య అధ్యక్షతన జరిగిన కెబినెట్ సమావేశంలో చేసిన తీర్మానాలను న్యాయశాఖ మంత్రి హెచ్‌కె. పాటిల్ విలేకరులకు తెలిపారు.ప్రగతి పథ ప్రాజెక్టులో 7110కిలోమీటర్ల గ్రామీణ రహదారులను అయిదు సంవత్సరాల్లో అభివృద్ధి చేసి నిర్వహణను చేపట్టేందుకు కర్ణాటక గ్రామీనరహదారుల అభివృద్ధి కార్పొరేషన్‌కు అప్పగించాలని తీర్మానించారు.ప్రధానమంత్రి గ్రామ సడక్‌యోజన, ముఖ్యమంత్రి గ్రామసడక్ యోజనలో వీటిని జారీచేస్తారు. పదిసంవత్సరాల రోడ్ల నిర్వహణ కాంట్రాక్టులు ముగిసిపోవటంతో కొత్తగా వాటిని సర్కారు అప్‌గ్రేడ్ చేయనుంది.మైసూరులో మైసూరు మెడికల్ కాలేజీ శతమానోత్సవంలో కెఆర్ ఆసుపత్రి బయటరోగుల విభాగం నూతన బిల్డింగ్ నిర్మాణానికి 75కోట్ల రూపాయలను మంజూరు చేసేదుకు అనుమతినిచ్చింది. కర్ణాటకలో 46829 సర్కారు స్కూళ్ల 1234 పియూసి కాలేజీల్లో ఉచిత విద్యుత్ త్రాగునీటి కల్పించే 29కోట్ల రూపాయల పనులకు సర్కారు అనుమతినిచ్చింది.కల్బుర్గి నగరాభివృద్ధి సంస్థ అక్కడి కుసనూరులో వసతి గృహాలను నిర్మించేందుకు 122కోట్ల రూపాయల పనులకు అనుమతి ఇచ్చింది.బెళగావిలో 157ఎకరాల్లో 137కోట్ల రూపాయలతో వసతి గృహాలు నిర్మించేందుకు సర్కారు అనుమతినిచ్చింది.కర్ణాటక స్థానిక సంస్థల్లో వసూలు కాని ఆస్తిపన్నుల బకాయిలు 1825కోట్ల రూపాయలను వసూలు చేసే బాధ్యతను స్థానిక స్వయంఉపాధి గ్రూపులకు అప్పగించేందుకు కెబినెట్ అనుమతి ఇచ్చింది.దీనికి బదులుగా ఆయా స్వయం సేవా సంస్థలు వసూలు చేసే పన్నుల బకాయిల్లో 5శాతం మొత్తాన్నిఆయా సంఘాలకు అలవెన్సులుగా ఇవ్వాలని ఆదేశించారు.హాసన్ ఇంజనీరింగ్ కాలేజీ పనుల కోసం 59కోట్ల రూపాయల బకాయిలను చెల్లించేందుకు కెబినెట్ అనుమతి ఇచ్చింది.కోలారు బంగారు గనుల ప్రాంతంలో 13 టెయిలింగ్ డంప్‌లు ఉన్న వెయ్యిఎకరాల భూమిని మళ్లీ గనుల తవ్వకాలకు అనుమతి ఇచ్చేందుకు కేంద్ర సర్కారు కోరినట్లు వాటిలో కొత్తగా తవ్వకాలు జరిపేందుకు రాజ్య సర్కారు సమ్మతించింది.కర్ణాటకలో ఇకపై అన్ని సర్కారు సభల్లో మహాత్మగాంధీ ఫోటోపాటు బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోను కూడా తప్పనిసరిగా పెట్టి గౌరవం సూచించాలని మంత్రివర్గం ఆదేశించింది.

## హనకనహాళ్ అంజిబాబును అభినందించిన ఎమ్మెల్యే....

కణేకల్లు, జూన్ 20 ప్రభాతవార్త:



ఎమ్మెల్యే కాలవకు పూలమొక్కను అందిస్తున్న హనకనహాళ్ అంజిబాబు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులును అనంతపురం పార్లమెంట్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి హనకనహాళ్ అంజిబాబు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అంజిబాబును అభినందించారు. నియోజకవర్గంలో శక్తికి మించి దళితులను చైతన్యం చేయడంలో కీలకంగా వ్యవహరించావని, భవిష్యత్తులో ఇంకా కష్టపడి పనిచేయాలని, కష్టపడిన వారికి గుర్తింపు, ఫలితం ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి పిలుస్తుంది కార్యక్రమం

బ్రహ్మసముద్రం జూన్ 20 ప్రభాతవార్త,



కార్యక్రమం దృశ్యం

మండల కేంద్రంలోని అంగన్‌వాడి కేంద్రంలో అంగన్‌వాడి పిలుస్తుంది కార్యక్రమంను సీడిపీఓ ప్రసన్నలక్ష్మీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిదిగా ఎంపిడీఓ దాసానాయక్, యంఈఓ క్రిష్ణానాయక్‌లు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ మాట్లాడుతూ అంగన్‌వాడిలో కిశోరబాలికలకు బాలురకు పౌష్టికాహారం అందించడం వలన పిల్లలు ఆరోగ్యంగా వుంటారని అన్నారు. పిల్లల తల్లులు తమ పిల్లలను అంగన్‌వాడి కేంద్రాలకు పిల్లలను పంపి పిల్లల ఆరోగ్యం పౌష్టికాహారం అందేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీడిపీఓ కాసింబి,రామాంజినమ్మ,ప్రదానోపాధ్యాయురాలు యశోద,అంగన్‌వాడి టీచర్‌లు సత్యమ్మ,శాంతమ్మ,చంద్రమ్మ,బషీరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రెవెన్యూ దినోత్సవం

బ్రహ్మసముద్రం జూన్ 20 ప్రభాతవార్త,

మండల తహశీలాద్ర్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ క్రిష్ణా అధ్యక్షతన రెవెన్యూ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.డీటి క్రిష్ణా మాట్లాడుతూ రెవెన్యూ అధికారలు మనిషి పుట్టినా మృతిచెందినా రెవెన్యూ పాత్ర ముఖ్యమైనదని పుట్టినప్పుడు బర్త్ సర్టిఫికేట్,మృతిచెందాక డెత్ సర్టిఫికేట్ జారీచేయడంలో రెవెన్యూఅధికారులపాత్ర కీలకమైనదని అన్నారు. రెవెన్యూ దినోత్సవం సందర్భంగా రైతులను కార్యక్రమంలో భాగస్వాములుగా కూర్చోపెట్టి రెవెన్యూ అధికాలరు విధులు వారితో ప్రజలు ఏవిధంగా పనిచేయించుకోవాలో వివరించారు.అనంతరం రెవెన్యూ కార్యాలయంలో చాలాకాలంగా అటెండర్‌గా విధులు నిర్వహించిన సీనియర్ అటెండర్ నరశింహులకు రైతులతో దుస్సాలువా,పూలహారంతో సన్మానం చేశారు.అనంతరం మండల సర్వేయర్ సుకర్ణ విలేజ్ సర్వేయర్‌లతో సమీక్ష సమావేశంశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విఆర్‌ఓలు,సర్వేయర్‌లు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీటి క్రిష్ణ

## ప్రజా సమస్యలే ధ్యేయం... తహసీల్దార్ చిట్టిబాబు

రాయదుర్గం రూరల్, జూన్ 20 ప్రభాతవార్త:



రెవెన్యూ సిబ్బందితో మాట్లాడుతున్న తహసీల్దార్ చిట్టిబాబు

ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించగవే ధ్యేయమని తహసీల్దార్ చిట్టిబాబు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని రెవెన్యూ కార్యాలయంలో ఘనంగా రెవెన్యూ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బందితో తహసీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ డే సందర్భంగా రెవెన్యూ సేవలలో తీసుకోవాల్సిన మెలుకువలు, తగు సూచనలు అందించారు. రెవెన్యూ కార్యాలయంలోకి వచ్చే ప్రజలకు అధికారులు నెమ్మదిగా ఉండి తమ సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ప్రజలు అధికారులను ఎలా నమ్ముతారన్నారు. ప్రజలు ఏదైనా సమస్యపై వచ్చినప్పుడు సమస్యను పరిష్కరించేందుకు ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలన్నారు. అనంతరం జాతీయ గీతాలాపన ఆలకించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సవితమ్మను కలిసిన తెదేపా నాయకులు

గోరంట్ల జూన్ 20 ప్రభాతవార్త



మంత్రికి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నాయకులు

రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మరియు చేనేత శాఖ మంత్రి సవితమ్మని గోరంట్ల మండల తెదేపా నాయకులు కలిశారు. రాష్ట్ర శాసనసభ కార్యలయంలో బిసి వెల్ఫేర్ మరియు హ్యాడ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ సోమశేఖర్ సీనియర్ నాయకులు బాలకృష్ణ చౌదరి, మాజి సర్పంచ్ నరేష్,మాజి సర్పంచ్ నడిమామిడి, ఉత్తంరెడ్డిలు గురువారం విజయవాడలోని మంత్రి క్యాంప్ కార్యలయంలో కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినందినలు తెలియజేశారు.భవిష్యత్తులో సవితమ్మ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆమె సారధ్యంలో పెనుకొండ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## తుంగభద్ర సమాంతర జలాశయం నిర్మాణంపై ఆంధ్ర, తెలంగాణతో చర్చ

### - ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

బళ్లారి, జూన్20, ప్రభాతవార్త;



జిందాల్ ఎయిర్‌పోర్టులో మీడియాతో మాట్లాడుతున్న సీఎం సిద్ధరామయ్య

తుంగభద్ర జలాశయంలో పేరుకుపోయిన పూడిక సమస్య పరిష్కారానికి కొప్పళ జిల్లా గంగావతి తాలూకా నవలి వద్ద నిర్మించతలపెట్టిన సమాంతర జలాశయం నిర్మాణం విషయమై త్వరలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులతలో చర్చ జరపనున్నట్లు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తెలిపారు. బళ్లారి జిల్లా తోరణగల్‌లోని జిందాల్ స్టీల్ ప్లాంట్ విమానాశ్రయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. తుంగభద్ర సమాంతర జలాశయం నిర్మాణంకు సంబంధించి ఇప్పటికే బడ్జెట్‌లో ప్రకటించినట్లుగా డీపీఆర్ సిద్ధం చేసే కార్యం జరుగుతున్నదన్నారు. కేఎస్ ఆర్టీసీ బస్సు చార్జీల పెంపు యోచన ప్రభుత్వం చేయడంలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపిన ముఖ్యమంత్రి పెట్రోల్, డీజిల్ ధరల పెంపు అనివార్యమయ్యిందని, అయితే గ్యారంటీ యోజనలకు పెట్రోల్ ట్యాక్స్ నిధులు వినియోగించడంలేదని స్పష్టం చేశారు. ఇంతకముందు క్రూడాయిల్ ధర తగ్గినప్పుడు కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిందని సమర్థించుకున్నారు. సండూరు దేవదారి అటవీ ప్రాంతంలో కేఐసీఎల్ కుద్రేముఖ స్టీల్ కంపెనీకి ఇనుప ఖనిజం తవ్వకాల కోసం మైనింగ్ జరిపేందుకు అనుమతినిచ్చిన విషయమై అడిగిన ప్రశ్నకు అనుమతినిచ్చిన కేంద్ర మంత్రి కుమారస్వామినే అడగండని దాటవేశారు. ఈ సంవత్సరం గ్యారంటీ యోజనలకై రూ.60 వేల కోట్లు నిధులు కేటాయించినట్లు, గ్యారంటీ యోజనల ద్వారా రాష్ట్రం మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు ప్రారంభించినందుకు అంగన్‌వాడీ కార్యకర్తలు ఆందోళన చేపట్టిన విషయమై ప్రస్తావించగా, స్త్రీ శిశుసంక్షేమ అభివృద్ధిశాఖ, విద్యాశాఖ అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ సందర్భంలో కార్మికశాఖ మంత్రి సంతోష్‌లాడ్, బళ్లారి ఎంపీ ఇ.తుకారాం, కేఎంఎఫ్ అధ్యక్షుడు భీమానాయక్, కూడ్లిగి ఎమ్మెల్యే ఎన్.టి.శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగాపై సార్వజనికుల్లో జాగృతి

**బళ్లారి, జూన్20, ప్రభాతవార్త;** ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక తారానాథ్ ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యకళాశాల, ఆస్పత్రి అధ్యాపకులు, వైద్యులు, సిబ్బందిచే యోగా జాతా కార్యక్రమాన్ని చేపట్టారు. నగరంలోని ప్రముఖ రోడ్లపై యోగా ప్రాధాన్యతను వివరించే బ్యానర్లు, ఫ్లకార్డులు చేతబట్టి పాదయాత్ర నిర్వహించారు. తమతో పాటు తమ పిల్లలకు కూడా యోగాభ్యాసం శిక్షణ కల్పించాలని, అంతర్జాతీయస్థాయిలో భారత దేశానికి చెందిన యోగాకు ప్రాచుర్యం లభించిందని, ప్రపంచ దేశాల్లో ప్రజలు యోగాను తమ నిత్యజీవితంలో విధిగా పాటిస్తుండడం జరుగుతున్నది. భారతదేశం నుంచి స్వీకరించిన యోగా విశ్వవిఖ్యాతం కావడం భారత ప్రజల సుకృతమని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, మెడికల్ విద్యార్థులు బి.ఎన్.ప్రహ్లాద్‌రెడ్డి, రాజసింహా, డైరెక్టర్లు లక్ష్మణ్, షేక్‌సాబ్ తదితర వందలాది మంది జాతాలో పాల్గొన్నారు.

## రెవెన్యూ డే ను నిర్వహించిన రెవిన్యూ అధికారులు

గోరంట్ల జూన్ 20 ప్రభాతవార్త

గోరంట్ల మండల తహశీల్ధార్ కార్యలయంలో రెవెన్యూ డే ను తహశీల్ధార్ అక్బుల్ భాషా మరియు డిప్యూటీ తహశీల్ధార్ రెడ్డి శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.రెవెన్యూ ఇన్స్పెక్టర్,గ్రామ రెవెన్యూ అధికారులు,కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు కేక్‌ను కట్ చేసి సంతోషం వ్యక్త చేశారు.అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.మరీ ముఖ్యంగా రెవెన్యూ డే ను నిర్వహించుకోవడానికి గల కారణాన్ని వివరించారు.అన్ని చట్టాలు కూడా రెవెన్యూ శాఖకు అనుసంధానం అయ్యింటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



కేక్‌ను కట్ చేస్తున్న రెవెన్యూ అధికారులు

# హాస్టల్ విద్యార్థులు రెండు రోజుల్లో జాయిన్ కావాలి

## నూతనంగా హాస్టల్ సీట్లు కోసం దరఖాస్తులు చేసుకోండి

## - విద్యార్థులకు బీసీ వేల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి సూచన




అనంతపురం న్యూటౌన్, జూన్ 20 ప్రభాతవార్త

జిల్లాలోని 38 ప్రభుత్వ బీసీ ప్రీ మెట్రిక్, 17 పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్‌లో ఈ విద్యాసంవత్సరంలో వివిధ తరగతులకు చెందిన 5178 రెన్యూవల్ విద్యార్థులు (3,740 మంది ప్రీ మెట్రిక్ విద్యార్థులు,1438 మంది పోస్ట్ మెట్రిక్ విద్యార్థులు) హాజరు కావాల్సి ఉందని, కానీ ఇంత వరకు 2295 మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారని, ఇంకా 2883 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉందని బీసీ వేల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు ప్రారంభించి పది రోజులు అవుతున్నప్పటికీ విద్యార్థులు ఇంకాను హాజరుకాలేదన్నారు. కావున రెన్యూవల్ విద్యార్థులు హాస్టల్ వసతి కావాలనుకుంటే రెండు రోజుల్లో సంబంధిత హాస్టల్స్‌లో జాయిన్ కావాలని ఆదేశించారు. లేనిచో హాస్టల్ వస తి కోల్పోవడం జరుగుతుందన్నారు.

అదే విధంగా కళ్యాణదుర్గం బీసీ బాలికల వసతి గృహంలో ఈ విద్యాసంవత్సరంలో కొత్తగా ప్రారంభం అవుతుందని, 3వ తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న బాలికలు ఈ హాస్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ హాస్టల్‌లో సీటు కోసం వార్డెన్ పద్మావతి ఫోన్ నెం:8008 671755కు సంప్రది ంచాలన్నారు. అలాగే 38 ప్రీ మెట్రిక్ హాస్టల్‌లో ఫ్రెష్ అడ్మిషన్ల కోసం బాలురకు 3103 సీట్లు, బాలి కల కోసం 1364 సీట్లు ఉన్నాయని, 17 పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌లో ఫ్రెష్ అడ్మిషన్ల కోసం 622 సీట్లు, బాలికల కోసం 547 సీటు ఉన్నా యన్నారు. కావున అర్హులైన బిసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాల న్నా రు. హాస్టల్స్‌లో ఉచిత వసతి, నాణ్యమైన భోజనం, దుప్పట్లు, కాస్మోటిక్ ఛార్జీలు ఇస్తామన్నారు. రెన్యూవల్, ఫ్రెష్ అడ్మిషన్ల వివరాలు కో సం అనంతపురం ఏబీసీడబ్ల్యూవో సి.సుభాషిణి ఫోన్ నెం: 961899 8334, తాడిపత్రి ఏబీసీడ బ్ల్యూవో రంగమ్మ ఫోన్ నెం: 944055 7253, కళ్యాణ దుర్గం ఏబీసీడబ్ల్యూవో గంగాద్రి ఫోన్ నెం: 9346558001లకు సంప్రదించాలని కోరారు.

# ఏపీవోపై విచారణ చేయడంలో నిర్లక్ష్యం

## గత నెల 29న విచారణ చేయాలని ఉత్తర్వులు జారీ చేసిన డీఈవో




అనంతపురం న్యూటౌన్, జూన్ 20 ప్రభాతవార్త

అనంతపురం సమగ్రశిక్ష కార్యాలయంలో ఏపీవోగా పనిచేస్తున్న జె.నారాయణస్వామి గత డీఈవో యం.సాయిరాం హయంలో అనధికారికంగా సిసిగా కొన సాగుతూ విధులకు డుమ్మా కొట్టడం, సీసీఏ రూల్స్‌కు విరుద్ధంగా చీటీలు, చిట్స్ నడుపుతుండటం, దళిత ఉద్యోగులను అవమాన పరుస్తూ, హేళన చేస్తుండటంతో పాటు మరికొన్ని ఆరోపణలపై ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డా.హెచ్.రామచంద్ర, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యల్లన్న గత నెలలో డీఈవో రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇందుకు డీఈవో బి.వరలక్ష్మి సానుకూలంగా స్పందించి ఏపీవోపై వెంటనే విచారణ చేసి నివేదిక అందజ యాలని, విచారణ అధికారులుగా ఏడి క్రిష్ణయ్య, సూపరింటెండెంట్ ఆదినారాయణలను నియామిస్తూ డీఈవో గత నెల 29న ఉత్తర్వులు జారీ చేశారు. కానీ విచారణ అధికా రులు ఇప్పటికీ మూడు వారా లు గడుస్తున్నప్పటికీ విచారణ చేయకుండా నిర్లక్ష్యం చేస్తుం డటం గమనార్హం. విచారణ ఎప్పుడు చేస్తారని ఏడీని అడగగా...అదిగో ఇదిగో అం టూ నిర్లక్ష్యం చేస్తున్నారు. డీఈ వో కూడా విచారణ చేశారా? లేదా? అని ఏమాత్రం ఆరా తీయకపోవడం గమనా ర్హం. కనీసం ఇప్పటికైనా విచా రణ అధికారులు నిర్లక్ష్యం వీడి వెంటనే విచారణ చేసి నివేదిక అందజేయాలని ఫిర్యాదు దారులు డిమాండ్ చేస్తున్నారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి యోగా దోహదపడుతుంది

## - యోగా శిక్షకురాలు సంధ్య



అంబేద్కర్ సర్కిల్ నందు మానవ హారంలో యోగా శిక్షకురాలు సంధ్య

పామిడి, జూన్ 20 ప్రభాతవార్త

మానసిక వత్తిడిని తగ్గించి ఏకాగ్రతను పెంపొందిస్తూ సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఎంతగానో దోహదపడుతుందని అందువల్ల ప్రతిఒక్కరూ యోగా చేయాలని యోగా శిక్షకురాలు సంధ్య పిలుపునిచ్చారు. ఈనెల 21న అంతరా ్జతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో కలిసి గురువారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి యోగా ంధ్రప్రదేశ్..ఆరోగ్యాంధ్రప్రదేశ్.. యోగాతో ఆరోగ్యం.. యోగాతో ఆనందం అని నినదిస్తూ అంబేద్కర్ సర్కిల్‌లో మానవహారాన్ని నిర్వహించిరు.

ఈసందర్భంగా యోగా శిక్షకురాలు సంధ్య మాట్లాడుతూ యోగా, ద్యానం చేయటం ద్వార రోగాలను దూరం చేయవచ్చని తెలియజేస్తూ వయసుతో సంబందం లేకుండా యోగా చేయాలని యోగా చేయటం ద్వార కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈకార్య క్రమంలో శ్రీ సరస్వతీ విద్యా మందిరం పాఠశాల కమిటీ అద్యక్షులు జోజోడే కుమార్, సభ్యులు పత్రా శ్రీనివాసులు, అడ్వకేట్ దత్తు, కేజీబీవీ, టిసి ఉన్నత పాఠశాల, శ్రీ సరస్వతీ విద్యామందిరం, ఎస్ఎఫ్ఎస్, ట్రినిటీ పాఠశాలల ఉపాద్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల నుంచి యోగా అవగాహన ర్యాలీ





యోగా అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం జూన్ 20 ప్రభాతవార్త బ్యూరో

పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 20వ తేదీ గురువారం ఉదయం 7 గంటలకు అనంతపురం నగరంలోని టవర్ క్లాక్ దగ్గర ఉన్న ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల నుండి యోగా అవగాహన ర్యాలీ రాష్ట్ర ప్రభుత్వ ఆయుష్ డిపార్ట్‌మెంట్ మరియు వివేకానంద యోగ కేంద్రం అనంతపురం వారి సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అన్ని ప్రముఖ యోగ సంస్థలు, బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్, పతంజలి స్వాభిమాన్ ట్రస్ట్, ఆర్ట్స్ కాలే.ఇ విద్యార్థులు మొదలగు వారు అన్ని యోగా సంస్థల ప్రతినిధులు హాజరగుచున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని ఆయుష్ డిపార్ట్‌మె ంట్ సీనియర్ వైద్యాధికారులు డాక్టర్ రామకుమార్, డాక్టర్ తిరుపతి నాయు డు, డాక్టర్ రఫిక్ మరియు వివేకానంద యోగా కేంద్ర అధ్యక్షులు రాజశేఖ ర్‌రెడ్డి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలు విద్యార్థులు పాల్గొని ఈ యోగ అవగాహన ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. అలాగే ఈనెల 21 శుక్రవారం 10వ అంతర్జాతీయ యోగ దినో త్సవం సందర్భంగా అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు ఉదయం 6.30 నుంచి 7,30 వరకూ సామూహిక యోగ ప్రదర్శన జరు గుతుంది. ఈ కార్యక్రమానికి జిల్లా ఉన్నతాది.కారులు ప్రజా పరిధిలో ప్రజా ప్రతినిధులు ప్రజలు విద్యార్థులు పాల్గొని యోగ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరడం జరిగగింది.

# ఘనంగా ఎఐసిఎఫ్ 28వ వార్షికోత్సవం




కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

అనంతపురం, జూన్ 20 ప్రభాతవార్త బ్యూరో

అరవిందనగర్‌లోని జీసస్ కంపాషన్ చర్చిలో ఆల్ ఇండియా క్రిష్టియన్ ఫెడరేషన్ (ఎఐసిఎఫ్) 28వ వార్షికోత్సవాన్ని జిల్లా అధ్యక్షుడు విల్సన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఫాస్టర్ల సంఘం అధ్యక్షుడు మోజస్ అనిల్ కుమార్ ప్రార్ధన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎఐసిఎఫ్ రాష్ట్ర ఉపాధ్య'క్షుడు కొఠారి విక్టరీ డేనియల్ మాట్లాడుతూ ఎఐసిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు గద్దెపాటి విజయరాజు దళిత క్రైస్తవుల హక్కులు , సంక్షేమం గురించి ప్రారంభించిన ఎఐసిఎఫ్ నేటికి 28 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా క్రైస్తవులం దరికీ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవుల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతున్న ఎఐసిఎఫ్‌ను మరింత బలోపేతం చేసి క్రైస్తవులకు అండగా నిలిచేందుకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఎఐసీసీ రాష్ట్ర కార్యదర్శి కాంతి జాన్ వెస్లీ, ఐసిఎఫ్ జిల్లా అధ్యక్షుడు కమలాకర్‌రావు పాల్గొని శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు విల్సన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని శుభా కాంక్షలు తెలుపుకున్నా రు. ఈ కార్యక్రమంలో ఎఐసి ఎఫ్ సభ్యులు నెల్లూరి కిరణ్ కుమార్, ప్రణయ్, జీవన్ షాలెం, జిల్లాలోని ఫాస్టర్లు పాల్గొన్నారు.

# మెరుగైన సేవలు అందిస్తే ప్రజల్లో గౌరవం

## - ఎన్నికల ప్రక్రియలో పోలీసుల పనితీరు భేష్. - కేసుల్లో పురోగతి సాధించండి - జిల్లా ఎస్పి మాధవరెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పి మాధవరెడ్డి.



ప్రశంశా పత్రాలను అందజేస్తున్న ఎస్పి మాధవరెడ్డి.

పుట్టపర్తి రూరల్ 20 ప్రభాతవార్త

ప్రజలకు మెరుగైన సేవలు అందించినపుడే పోలీస్ వ్యవస్థ పట్ల గౌరవం పెరుగుతుందని జిల్లా ఎస్పి మాధవరెడ్డి పేర్కొన్నారు.గురువారం సాయిఆరామం అతిథి గృహంలో జిల్లాలోని పోలీస్ అధికారులతోనే నేరాలు,చట్టాలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజల మన్నలను పొందే విధంగా పోలీసుల పనితీరు మరింత మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.నూతన ప్రభుత్వానికి అనుగుణంగా పనితీరును మెరుగుపరుచుకోవాలన్నారు.ఎన్నికలు ముగియడంతో తిరిగి యధావిధంగా పోలీస్ వ్యవస్థ కొనసాగుతుం దన్నారు. ప్రభుత్వాలకు ఏకపక్షంగా వ్యవహరించిన అధికారులకు సంబంధించి పక్కా ఆధారాలతో ఫిర్యాదులు అందితే విచారణ జరిపి శాఖపరంగా చర్యలు తీసుకొంటామాన్నారు.ప్రజలు ఇబ్బందులతో సమస్యలతో పోలీస్‌ను ఆశ్రయిస్తారని వాటిలో నిజాలు విచారించి చర్యలుతీసుకోవాల న్నారరు. అనంతరం ముగిసిన ఎన్నికల ప్రక్రియలో ఎలక్షన్ సిబ్బంది,ఎస్పి, డిసిఆర్‌బి,పోలీసులు సమీష్టిగా పనిచేసి జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరపగలిగామన్నారు.ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుండి జిల్లా వ్యాప్తంగా నాటుసార ఊట మరియు 65 లక్షల విలువచేసే 16 వేల లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకొవడం పాటు 1002 మందిపై కేసులు నమోదు చేశామన్నారు.సుమారు ఐదు నెలల నుండి జిల్లా వ్యాప్తంగా 13,535 మందిని సత్ప్రవర్తన నిమిత్తం బైండోవర్ చేయడం జరిగిందన్నారు.గతంలో నమోదైన తీవ్రమైన నేరాల్లో నమోదైన కేసులను సమీక్షించి ఆయా కేసులలో పురోగతిని సంబందించిన అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పోలీసులకు కొత్తచట్టాలపై అనంతపురం లీగల్ లడ్వైజర్లు విష్ణువర్ధన్ రెడ్డి,సాయినాద్‌రెడ్డిలలు భారతీయ న్యాయ వ్యవస్థ,భారతీయ నాగరిక సురక్ష సమితి వంటి వాటిపై పోలీసులకు అవగాహన కల్పించారు.అనంతరం ఇటీవల ముగిసిన సార్వత్రిక ఎన్నికలలో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించిన పోలీసులకు ప్రశంశా పత్రలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ అధికారులు శ్రీలత,వాసుదేవన్, శ్రీనివాసులు,బాజిజాన్ సైదా,సిఐలు,ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మండల రెవెన్యూ దినోత్సవ వేడుకలు



రెవెన్యూ డే సందర్భంగా విఆర్ఏలకు సన్మానిస్తున్న సిబ్బంది

నల్లచెరువు, జూన్ 20, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో మండల రెవెన్యూ దినోత్సవం సందర్భంగా రెవెన్యూ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రవికుమార్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ కలెక్టర్ నుండి గ్రామ రెవెన్యూ సహాయకులు వరకు 24/7 నిరంతరం నిస్వార్థ సేవలు అందిస్తూ రెవెన్యూ ఉధ్యోగులకు 235 ఏళ్ళ తర్వాత ఏర్పాటుచేసిన ప్రభుత్వం జూన్ ప్రతి ఏటా 20వ తేదిన రెవెన్యూ దినోత్సవ వేడుకలను జరుపుకొనుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీఓ జారీ చేసిందన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ విఆర్ఏలకు, వెంకటదాసు, నరసింహులుకు, రెవెన్యూ అధికారులకు దుశ్శాలువతో సన్మానించి పూలమాలలు వేశారు. వారి శ్రమ తగ్గట్టు ఉద్యోగరీత్యను గుర్తించి అధికారులు సన్మానం నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిటి క్రాంతి, రిజర్వ్ డిటి రమణబాబు, ఆర్ఐ అశోక్ చక్రవర్తి, విఆర్ఏలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత గుండె నిపుణుల వైద్య పరీక్షలు



ఉచిత గుండె నిపుణులు పరీక్షలు నిర్వహిస్తున్న అనంతపురం సవేరా హాస్పిటల్ వైద్యాధికారులు

నల్లచెరువు, జూన్ 20, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని సాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం అనంతపురం సవేరా హాస్పిటల్ డాక్టర్ బాలకిషోర్ హాజరయ్యారు. ఈ ఉచిత వైద్య శిభిరానికి సుమారు 200 మందికి పైగా గుండె పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ తెలిపారు. మధుమేహం, బిపి ఈసిజి, 2డి ఎకో పరీక్షలు చేయగా దాదాపుగా 11 మందికి అంజియోగ్రం అవసరం అని గుర్తించారు.

వీరికి మెరుగైన చికిత్స కోసం అనంతపురం కిమ్స్ సవేరా హాస్పిటల్‌కి రమ్మని చెప్పడం జరిగింది. అవసరం అయిన వారికి స్టంట్ మరియు బైపాస్ సర్జరీ ఆరోగ్య శ్రీ ద్వారా చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన సాయిబాబా ఆలయం కమిటీ సభ్యులకు గ్రామ ప్రజలు కృజ్ఞతలు తెలియజేశారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## - రూరల్ మండల ఎంపిడిఓ వై.పుల్లయ్య.డాక్టర్ ప్రసాద్



పరిసరాల పరిశుభ్రతపై అధికారులకు వివరిస్తూన్న డాక్టర్.ప్రసాద్.

అనంతపురం రూరల్,జూన్ 20 ప్రభాతవార్త:

గ్రామాలలో నివసించే ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా జీవించ ˆవచ్చాని రూరల్ మండల ఎంపిడిఓ వై. పుల్లయ్య,డాక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు.గురువారం రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ఏఎన్ఎంలు,సచివాలయ కార్యదర్శులు,ఇంజనీరింగ్ సిబ్బందితో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తీసుకోవలసిన చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూరల్ మండల గ్రామాలలో నివసించే ప్రజలందరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మనకు ఎటువంటి రోగాలు రావన్నారు.పంచాయితీ కార్యదర్శులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అందరు ప్రతి శుక్రవారం డ్రై డే పాటీస్తూ ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలన్నారు.ప్రజలందరు పరిశు భ్రమైన తాగునీరును తీసుకోవా లన్నారు. కావున ప్రజలందరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్య మును కాపాడుకోవాలని ఆయ న ప్రజలకు తెలియజేశారు. సీజనల్ వ్యాధులు నిర్మూలన కో సం గ్రామ పంచాయితీలలో డ్రైనేజీ కాలువలు శుభ్రం చేసి అదే విధంగా వీధుల్లో బ్లీసింగ్ పౌండర్‌తో పాటు పాగింగ్, శానిటేషన్ పనులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు డాక్టర్‌ప్రసాద్, అంజినే యు లు,దామోదర్‌రెడ్డి, సచివాలయ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కణేకల్లు మండలంలో కేంద్ర కరువు బృందం పర్యటన

( మొదటి పేజీ తరువాయి ) ఎర్పడి కనీసం పశువులకు మేత కూడా రాలేదని, పెట్టిన పెట్టుబడి చేతికి అందక తీవ్రంగా నష్టపోయా మన్నారు. కావున కేంద్ర అధికారులు రైతులకు న్యాయం చేయాలని కోరారు. రైతు కె.మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ నాకు ఒక ఆవు, రెండు గేదలు, ఐదు గొర్రెలు ఉన్నాయని, నాకున్న 5.90ఎకరాలలో విస్తీర్ణంలో పంట సాగు చేసి జీవనం సాగించేవాడినని, గత నవంబర్, డిసెంబర్ నెలలో వర్షాలు లేక వాటికి మేత పెట్టలేక, మేతను, డబ్బులు పెట్టి కొనలేక, పెట్టిన పంట చేతికి అందక పశువులను అమ్మకానికి పెట్టే పరిస్థితి వచ్చిందన్నారు. కావున పాడి రైతులను ఆదుకోవాలని కోరారు. సత్తార్‌బాషా మాట్లాడుతూ నేను వ్యవసాయభూమి లేక కూలిగా పోతూ జీవనం సాగించేవాడినని, నేను నా కుటుంబ సభ్యులతో కలిసి ఉపాధి హామీ పనులకు వెళ్ళేవాళ్ళమని, ఈ సీజన్‌లో వర్షాలు లేక వ్యవసాయ పనులకు వెళ్లలేక మాకున్న 100పని దినాలు అయిపోగా ఆర్థికంగాఇబ్బంది పడుతున్నామన్నారు.కావున మమ్మల్ని ప్రభుత్వం వారు ఆదుకోవాలని, ఉపాధి హామీ పని దినాలు పెంచాలని కోరారు. రవీంద్రరెడ్డి అనే గ్రామస్థుడు మాట్లాడుతూ మా గ్రామానికి తాగునీరు కూడా ఇబ్బంది ఉందని, మీరే మా గ్రామాన్ని ఆదుకోవాలని కోరారు. క్షేత్రస్థాయిలో పర్యటించి, పరిశీలించి తయారు చేసిన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జాయింటల్ కలెక్టర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం ఈ రోజు కణేకల్లు మండలంలోని సొల్లాపురం గ్రామంలో పర్యటించడం జరిగిందని, రైతులు, గ్రామస్థులతో సమావేశం నిర్వహించి కరువు పరిస్థితులను అడిగి తెలుసుకున్నారని, నివేదికను కేంద్ర ప్రభుత్వానికి కేంద్ర బృందం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీఓ రాణి సుస్మిత, వ్యవసాయశాఖ జేడి ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధకశాఖ జేడి సుబ్రహ్మణ్యం, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, ఉద్యాన శాఖ డిడి రఘునాథరెడ్డి, ఏపీఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, వివిధశాఖల అధికారులు, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రబృందానికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తరుపఉన టిడిపి నాయకులు వినతిపత్రం అందించారు.